## రేపు 'తారా'లో పీజీ స్పాట్ అడ్మిషన్స్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 22 : కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 24న పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తారా కళాశాలలో ఎంఏ ఆంగ్లం, తెలుగు, రాజనీతి శాస్త్రం, ఎంకాం, ఎమ్మెస్సీ బాటనీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, జువాలజీ సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నట్లు వివరించారు. పీజీలో చేరే విద్యార్థులు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ మెమోలు, టీసీ, 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనాఫైడ్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ ఒరిజినల్ పత్రాలు, 2 సెట్ల జీరాక్స్ పత్రాలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో 24న హాజరుకావాలని సూచించారు.

## ఓంకారేశ్వరాలయంలో పూజలు

కోహీర్, నవంబర్ 22 : మండలకేంద్రంలోని ఓంకారేశ్వరాలయంలో భగీరథ నాగభూషణ సుహృద్భావ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప దక్షిణామూర్తి దీక్షితులు ఆధ్వర్యంలో బుధవారం చాతుర్మాస్య వ్రతదీక్ష విరమణ వేడుకలు ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా పుణ్యాహవచనం, రుత్విక్ వర్ణం, దేవాతాది వాసం, ఏకాంబర ఓంకారేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం నిర్వహించారు. 26న శతచండీ పారాయణం, హోమం, అభిషేకం, రుద్రస్వాహాకారం, సాయంత్రం 5గంటలకు శారదాంబ పల్లకీ సేవ, 27న పూర్ణాహుతి, అన్నదానం నిర్వహిస్తాన్నారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.


### బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావనమందికి తెలియజేయునది ఏమనగా నా కక్షిదారులు అయిన వై. అభిజీత్ S/O వై.ఈ. ప్రసాద రెడ్డి 32 సం॥లు, వ్యాపారవేత్త, ఫ్లాట్ నంబర్ 424, రోడ్ నంబర్ 78, జుబ్లా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ మరియు ఎం ధీరజ్ రెడ్డి S/O ఎం హరినాథ రెడ్డి 27 సం॥లు, వ్యాపారవేత్త, విల్లా 20, అపర్ణ ఎలిక్సిర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ మరియు మాదాడి సాయి ప్రద్యుమ్న రెడ్డి S/O ఎం రవీందర్ రెడ్డి, 28 సం॥లు, వ్యాపారవేత్త, ఫ్లాట్ నెం. 204, ట్రాంక్విల్ టవర్స్ బిల్డింగ్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ - గంగారం గ్రామము, కొండాపూర్ మండలము, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో గల క్రింద కనబరిచిన ఆస్తిని, క్రింద కనబరిచిన వ్యక్తుల నందు ఖరీదుకు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ఇట్టి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గానీ, అనుభవము గానీ, క్లెయిములు గానీ ఉన్న యెడల, వాటిని నిరూపించు పత్రాలను, ఆధారాలను, నా యెదుట ఈ ప్రకటన వెలువడిన ఏడు(7) దినములలోగా హాజరు పరచవలయును. అట్లు హాజరుపరచని యెడల నా కక్షిదారుడి ఆస్తిని వివాదరహితముగా భావించి క్రింద కనబరిచిన వ్యక్తుల నుండి రిజిష్టర్ చేయించుకొని, విక్రయధనాన్ని చెల్లిస్తాడు. తదుపరి ఉత్పన్నమయ్యే సమస్యలకు నా కక్షిదారులు బాధ్యుడు కాడు.

| హక్కుదారుని పేరు | సర్వే నంబర్ | విస్తీర్ణము Ac-Guntas | హద్దులు |
|---|---|---|---|
| మంగలి దీపిక W/O మంగలి శంకర్ మోమిన్ పేట్, మోమిన్ పేట్, వికారాబాద్ జిల్లా | 177/అ2/1/2 | ఎ1-00 గుం॥ | ఉ॥అమిడా బేగం ద॥మంగలి ప్రభు తూ॥ప్రశాంత్ ప॥రోడ్ |
| కట్టా ఆగ్నెస్ W/O పద్మారావు 1-7-904/2, రాంనగర్, హైదరాబాద్ | 177/అ 177/ఆ1 | ఎ 1-00 గుం॥ ఎ 1-03 గుం॥ | ఉ॥కాంతయ్య ద॥లక్ష్మి తూ॥సోలమన్ ప॥మంగలి దీపిక |
| దేవరంపల్లి ప్రశాంత్ S/O డి.చంద్రయ్య H. No. 5059, MAC సొసైటీ, రామచంద్రపురం, మెదక్. | 177/అ2/1/2 | ఎ 0-20 గుం॥ | ఉ॥లక్ష్మి ద॥మంగలి ప్రభు తూ॥సోలమన్ ప॥మంగలి దీపిక |
| పి. ప్రకాశం S/O పి.లక్ష్మయ్య 4-30, గంగారం గ్రామము, కొండాపూర్ మండలము, సంగారెడ్డి జిల్లా | 178/ఉ2 | ఎ 0-20 గుం॥ | ఉ॥పి.ప్రకాశం ద॥కట్టా ఆగ్నెస్ తూ॥ ఇ. రవి ప॥ఇ. కాంతయ్య |
| ఇలపొల్ల కాంతయ్య S/O చంద్రయ్య, గంగారం గ్రామము, కొండాపూర్ మండలము, సంగారెడ్డి జిల్లా | 178/ఇ/1/1 | ఎ 0-20 గుం॥ | ఉ॥పి.ఉమారాణి ద॥కట్టా ఆగ్నెస్ తూ॥ పి. ప్రకాశం ప॥ఇమామ్ |
| సింగదాసరి ప్రశాంతి D/O ఎస్. డేవిడ్, H. No. 3640, రోడ్ నెం. 7, MIG-2, తెల్లాపూర్, మెదక్ | 178/ఇ/2/1/2 178/ఇ/2/2 | ఎ 0-06 గుం॥ ఎ 0-20 గుం॥ | ఉ॥పి.ఉమారాణి ద॥కట్టా ఆగ్నెస్ తూ॥ పి. ప్రకాశం ప॥ఇమామ్ |
| మామిడికుంట ప్రవీణ్ కుమార్ S/O నర్సిములు, చత్రంపల్లి, మోమిన్ పేట్, వికారాబాద్ | 197/ఆ/1/2/1 | ఎ 0-21 గుం॥ | ఉ॥రామ్ రెడ్డి ద॥ఆంజనేయులు తూ॥ బుచ్చిరెడ్డి ప॥నర్సింహా రెడ్డి |
| తుమ్మూరి బాపిరాజు S/O టి. పేర్రాజు కూకట్ పల్లి హైదరాబాద్ | 197/ఆ/1/2/2 | ఎ 0-20 గుం॥ | ఉ॥రామ్ రెడ్డి ద॥ఆంజనేయులు తూ॥ బుచ్చిరెడ్డి ప॥నర్సింహా రెడ్డి |
| వి. అమృతమ్మ W/O అంజయ్య మోమిన్ పేట్, వికారాబాద్ | 178/రు2 | ఎ 0-17 గుం॥ | ఉ॥రామ్ రెడ్డి ద॥ఆంజనేయులు తూ॥ బుచ్చిరెడ్డి ప॥నర్సింహా రెడ్డి |
| | మొత్తం | ఎ 6-27 గుం॥ | |

**వి. రోహిత్**
న్యాయవాది, తెలంగాణ హైకోర్టు
H. No. 8-2-269/W/3, రోడ్ నెం. 2, బంజారా హిల్స్,
హైదరాబాద్ - 500033. మొబైల్ - 95500 10101

సదాశివపేట పట్టణంలో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచార ర్యాలీ

సదాశివపేట : చింతా ప్రభాకర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్ ప్రచార జోరు

- సంగారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం
- సీఎం కేసీఆర్‌తోనే ఊరూరా అభివృద్ధి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

సదాశివపేట/ కొండాపూర్, నవంబర్ 22 : సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి జీవితాంతం కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని 23, 22, 8 వార్డుల్లో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికల వచ్చి మాయమాటలు చెప్పే జగ్గారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రత్యర్థులు మోసపూర్తి మాటలు చెప్పి ప్రజలను రెచ్చగొడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసి చూపించిందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నారని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ సతీమణి అరుణ, కూతురు స్రవంతి 25వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్‌గౌడ్, రవినాయక్, వడ్ల మహేశ్వరి, పిల్లోడి విశ్వనాథం, ఆకుల శివకుమార్, విద్యాసాగర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కోడూరి అంజన్న, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, మైనార్టీ అధ్యక్షుడు కామెల్, బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు బిట్ల ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పథకాలపై ప్రచారం

కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని నాయకులు, యువకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ అర్చనాఅంజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామా ధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు ప్రభుస్వామి, రామచందర్, రవీందర్, రమేశ్, సర్దార్, మొగులాన్, అనిల్, నాగేందర్, వార్డు సభ్యులు శేఖర్, స్వామి, పాండు, భాస్కర్ పాల్గొన్నారు.

### గిరిజన తండాల్లో జోరుగా ప్రచారం

కొండాపూర్ మండలం దొబ్బకుంట, మాచేపల్లి, సీతారం కుంట, తమ్మలీబాయితండాల్లో ప్రచారం చేపట్టారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అనితానాయక్, సర్పంచ్‌లు శివలీలా జగదీశ్వర్, నర్సింహులు, రాములునాయక్, రుక్ముద్దీన్, జడ్పీటీసీ పద్మావతీపాండు రంగం, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, మాజీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రాజు, డైరెక్టర్ జైరాం, నేతలు మల్లాగౌడ్, నాగయ్య, దేవేందర్, ప్రేమానందం, రాజిరెడ్డి, జయేందర్‌నాయక్, రవీందర్, రాజు ఉన్నారు.

సదాశివపేట : ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

సదాశివపేట : 25వ వార్డులో చింతాప్రభాకర్ సతీమణి అరుణ ప్రచారం

కొండాపూర్ : గంగారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండాపూర్ : మాచేపల్లిలో ప్రచారం చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అనితానాయక్, బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట : చింతా ప్రభాకర్‌కు హారతిఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+తీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657